క్లుప్తంగా

'గడప గడప' అర్జీలన్నింటికీ పరిష్కారం

మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు



మాచర్ల: పురపాలక సంఘ అభివృద్ధికి పూర్తిస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు చెప్పారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్నింటినీ పరిష్కరిస్తామని వివరించారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి సూచనల మేరకు పట్టణంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు.

మజ్జిగ పంపిణీ



మాచర్ల: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, మెప్మా ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం మెప్మా ప్రాజెక్టు ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు.

వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవాలు

గురజాల : నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో మడేలయ్య స్వామి ఆలయం, రామాలయం ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్న సమయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఆలయ అభివృద్ధి కమిటీల అధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

ఆలయ వార్షికోత్సవాలు

గురజాల నగర పంచాయతీ పరిధిలోని రెడ్డిబండ వద్ద ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం 8వ వార్షికోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేకువ జాము నుంచి స్వామికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేకువ జాము నుంచి భక్తులు ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు చల్లగుండ్ల శ్రీనివాస్ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నేడు ఎంసెట్, నీట్ మోడల్ పరీక్షల నిర్వహణ



పిడుగురాళ్ల: చింతలపూడి చారిటబుల్ ట్రస్టు, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్కాలర్స్ జూనియర్ కాలేజీ, శ్రీచైతన్య కాలేజీలలో విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్, నీట్ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పల్నాడు హాస్పిటల్ అధినేత డాక్టర్ అశోక్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కోట సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. వివరాలకు 77993 34980, 63044 12299 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వివాహిత దుర్మరణం



వెల్దుర్తి: రోడ్డు ప్రమాదంలో ఓ వివాహిత దుర్మరణం పాలైన ఘటన రచ్చమల్లపాడు–శ్రీరాంపురంతండా గ్రామాల మధ్య గురువారం జరిగింది. రచ్చమల్లపాడు గ్రామానికి చెందిన షేక్ రంజాన్‌బీ (45) కూలిపనుల నిమిత్తం ట్రాక్టర్‌పై వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయటంతో ట్రాక్టర్ వెనుకభాగంలో ఉన్న రంజాన్‌బీ రోడ్డుపై పడింది. రంజాన్‌బీ తలకు తీవ్ర గాయం కావటంతో అక్కడికక్కడే మరణించింది. రంజాన్ బీ భర్త జాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్ఐ కె.శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

7న గిరిజన సంఘాల ఐక్యవేదిక సమావేశం

చిలకలూరిపేట: ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక ఆత్మీయ సమావేశాన్ని ఈ నెల ఏడో తేదీన సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్‌లో గల మెడికల్ అసోసియేషన్ హాలులో నిర్వహించనున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి. శ్రీను నాయక్ తెలిపారు. ఎస్టీల సమస్యలు, రిజర్వేషన్ల అంశంపై ఢిల్లీ వెళ్లేందుకు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి సంఘ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

పేదల శ్రేయస్సే సీఎం జగన్ ధ్యేయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల: దేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రంలో ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు వెళ్లి మా మంచి పనులకు మద్దతివ్వాలని అడిగిన దాఖలాలు లేవని, ఇది ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) అన్నారు. గురువారం పట్టణంలోని 27వ వార్డులో కౌన్సిలర్ షేక్ మదార్‌సాహెబ్, షేక్ కరిముల్లా, మాచర్ల సుందరరావు, అప్పి శ్రీను, షేక్ ముస్తాఫాల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికీ మేలు చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నవరత్నాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తోందన్నారు. పీఆర్కే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధి గురించి వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందించారు. తొలుత ప్రజలు పీఆర్కేకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి బొట్టుపెట్టి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, అబ్దుల్ జలీల్, మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, దస్తగిరి, కౌన్సిలర్లు పోలా శ్రీను, చిన ఏసోబు, సురేష్, శంకర్, చందూ గౌడ్, మాచర్ల చిన ఏసోబు, షేక్ సుభాని, మస్తాన్, పార్టీ నాయకులు మారం వాసు, గులాం రసూల్, మక్కెన నాగేశ్వరరావు, బంగారయ్య, మస్తాన్‌రావు, పెద్దారపు శ్రీను, షేక్ రహీం, దేవనపల్లి కృష్ణ, సీతారామయ్య, గౌస్, కణితి మస్తాన్, అంగార్ బాషా, అల్లావుద్దీన్, సుభాని, సీతారామిరెడ్డి, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.



మాచర్ల 27వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

సీఎం జగన్‌కు బీజేపీ నేత జేజేలు

మాచర్ల: బీజేపీ రాష్ట్ర మైనార్టీ విభాగం సభ్యులు షేక్ సామ్రాట్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గురువారం తన ఇంటికి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తన కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని సీఎం జగన్‌కు జేజేలు పలికారు. మైనార్టీలకు సీఎం అండగా ఉంటున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తగా పనిచేయనున్నట్లు చెప్పారు. మైనార్టీలంతా సీఎం జగన్ వెంటే ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్ తురక కిషోర్, అబ్దుల్ జలీల్, షేక్ మస్తాన్, షేక్ మదార్‌సాహెబ్, మైనార్టీ నాయకులు షంషేర్, షేక్ ముస్తాఫా, షేక్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



షేక్ సామ్రాట్ ఇంటికి వెళ్లిన ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వడియరాజులకు సీఎం జగన్ ప్రాధాన్యం

ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

దాచేపల్లి : వడియరాజులను గుర్తించి సముచిత స్థానం కల్పించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం అన్నారు. నడికుడి మాజీ ఎంపీటీసీ పల్లపు వెంకటేశ్వర్లు నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడియరాజులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేస్తున్న ఘనత, వడియరాజులను చట్టసభల్లోకి తెచ్చిన ఘనత ఒక్క సీఎం జగన్‌కు మాత్రమే దక్కుతోందని ఆయన చెప్పారు. వడియరాజులకు ఏ కష్టం వచ్చినా తాను న్నాననే ధైర్యంను సీఎం జగన్ కల్పించారని, సీఎం జగన్ వలనే వడియరాజులకు సమాజంలో తగిన గుర్తింపు ఈ రోజు వచ్చిందన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తరువాత తొలిసారిగా దాచేపల్లికి వచ్చిన ఏసురత్నంను స్థానిక నాయకులు, వడియరాజులు సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లపు వెంకటేశ్వర్లు, నాయకులు బత్తుల వెంకయ్య, పల్లపు హనుమంతరావు, వేముల తిరుపతయ్య, దేవళ్ల వీరాస్వామి, తమ్మిశెట్టి నరసింహారావు, ఉప్పుతల నరసింహారావు, బత్తుల బాలయ్య, వేముల శ్రీనివాసరావు, బత్తుల బయ్యన్న, ఓర్సు దుర్గారావు, గుంజా వెంకట్రావ్, గుంజా శివ, ఉప్పుతల యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంను సన్మానిస్తున్న దృశ్యం

పులులు సంచరిస్తున్నాయ్ జాగ్రత్త

కారెంపూడి: కారెంపూడి, దుర్గి, బొల్లాపల్లి మండలాల సరిహద్దుల్లోని నల్లమల అటవీ ప్రాంతంలో రెండు పులులు సంచరిస్తున్నాయని, అడవిలోకి జీవాలను, ఆవులను మేతకు తోలుకెళ్లే కాపరులు జాగ్రత్తగా ఉండాలని, కొండ కింద సమీప పొలాలకు వెళ్లే రైతులూ అప్రమత్తంగా ఉండాలని వినుకొండ రేంజ్ ఫారెస్ట్ అధికారి సయ్యద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న 73 పులుల్లో రెండు పులులు కాకిరాల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సంచరిస్తున్నాయనే ఆనవాళ్లు ఉన్నాయని, ఇప్పటికే దుర్గి కొండ సమీపంలో ఆవుపై పులి దాడి చేసి చంపిందని పేర్కొన్నారు. పులులు రోజుకు 50 కిలోమీటర్ల మేర తిరుగుతాయని, ఈ నేపథ్యంలో అవి దుర్గి, కారెంపూడి, బొల్లాపల్లి మండలాలలోని అటవీ ప్రాంతాలలో ఎక్కడైనా తిరగవచ్చని వివరించారు.

ఘనంగా పోలేరమ్మ పాటి పాటేశ్వరమ్మ తిరునాళ్ల

బొల్లాపల్లి: మండలంలోని వడ్డెంగుంటలో గురువారం పోలేరమ్మ పాటి పాటేశ్వరమ్మ అమ్మవారి తిరునాళ్ల ఘనంగా నిర్వహించారు. మహిళలు తెల్లవారుజామున పొంగళ్లతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఏడు భారీ విద్యుత్ ప్రభల్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





నమో నారసింహా..

గురజాల జంగమహేశ్వరపురంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి దివ్య మంగళ స్వరూపాన్ని కనులారా తిలకించి పులకించారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే), ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. – గురజాల



వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం

దుర్గి: దుర్గి శివారులోని బుగ్గ డ్యాం వద్ద వేంచేసి ఉన్న చతుర్దశి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు వందలాది మంది పూజలు నిర్వహించి కానుకలు సమర్పించారు. సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు స్వామిని అలంకరించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మహిళలు తమ దైవానికి నైవేద్యాలు వండి మొక్కులు చెల్లించుకున్నారు. కరోనా వల్ల రెండేళ్లుగా వార్షికోత్సవం నిర్వహించని ఆలయ కమిటీ ఈ ఏడాది వైభవంగా ఉత్సవాలు నిర్వహించింది. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం మంగళ వాయిద్యాలతో స్వామి ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, ఎంపీటీసీ కటకం గోపాల్, నాయకులు కటకం చిన్న వెంకటయ్య, ఎకటీల బుచ్చిబాబు, వెలిదండి చంద్రజ్యోతి, తోట మూర్తి, చలవాది సత్యనారాయణ, గూడా రామకృష్ణ, కలపవాయి శ్రీను, పలుచూరి సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకారంలో లక్ష్మీ నరసింహ స్వామి

మాచర్లలో..

మాచర్ల: వైశాఖ శుద్ధ చతుర్దశి సందర్భంగా స్థానిక పీడబ్ల్యూడీ కాలనీలోని హరేకృష్ణ ఆశ్రమంలో నరసింహ స్వామి జయంత్యుత్సవం నిర్వహించారు. గురువారం నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన నిర్వహించారు. హరేకృష్ణ ఆశ్రమ సభ్యులకు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నరసరావుపేట రూరల్: మండలంలోని గురవాయపాలెం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ బాలనాగిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గురవాయపాలెం గ్రామానికి చెందిన హైమాల మరియదాసు రాత్రి బహిర్భూమికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేందుకు రోడ్డు పక్కగా నిలబడ్డాడు. అదే సమయంలో పల్సర్ మోటార్ సైకిల్‌పై గోనెపూడి గ్రామానికి చెందిన కొయ్యలమూడి సుబ్బారావు(32) అతి వేగంగా నడుపుతూ వచ్చి మరియదాసును ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. 108 అంబులెన్స్ ద్వారా నరసరావుపేట వైద్యశాలకు తీసుకురాగా అప్పటికే సుబ్బారావు మృతి చెందాడని డాక్టర్లు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన మరియదాసును మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

7న ఉచిత కంటి వైద్య శిబిరం

నరసరావుపేట రూరల్: స్నేహ హస్తాలు ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7న మండలంలోని పెదరెడ్డిపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని కల్యాణ మండపంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ ఫొటోస్టాట్ కాపీతో రావాలని సూచించారు. శుక్లాల ఆపరేషన్‌కు ఎంపికైన వారికి వైద్యుల సలహాల మేరకు ఉచితంగా కంటి లోపల అద్దాన్ని అమరుస్తారని పేర్కొన్నారు.

వైభవంగా రంగనాథుడి బ్రహ్మోత్సవాలు



యడ్లపాడు: మండలంలోని సొలసలో ఉన్న భూసమేత రంగనాయక స్వామి ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగో రోజు గురువారం ఆలయ ప్రధాన అర్చకులు పరుచూరి రామకృష్ణమాచార్యులు నేతృత్వంలో స్వామికి సుప్రభాత సేవ, బిందె తీర్థం, నిత్యార్చన, విష్ణు, లలిత సహస్ర నామార్చన, ఎదుర్కోలోత్సవాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని మండపాన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హరిచందన, మరో నలుగురు చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ముగ్ధమనోరుడిగా అలంకారకృతుడైన రంగనాథుడు హంస వాహనంపై పురవీధుల్లో దర్శనమిచ్చారు. భక్తులు ఎదురేగి పూజలు నిర్వహించారు. గ్రామపెద్దల సహకారంతో జరిగిన కార్యక్రమాల్ని ఆలయ ధర్మకర్తలు అర్వపల్లి మనోహర్, నాగజ్యోతి, ఈవో సీహెచ్. శివయ్య పర్యవేక్షించారు.

జన సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, జన సంక్షేమమే జగనన్న లక్ష్యమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. వీరాపురం గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ సుంకర విజయరామారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే నాలుగేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధి గురించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలతో పేదల స్థితిగతులను మార్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒకటో తేదీనే వలంటీర్లు గడప వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నారని ఎమ్మెల్యే సగర్వంగా చెప్పారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

వీరాపురం గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ మంచినీటిని అందిస్తామని పేర్కొన్నారు. డ్రెయినేజీలు, సీసీ రోడ్లను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ సుంకర విజయరామారావు, ఎంపీటీసీ పుల్లా జ్యోతి రమేష్, నాయకులు చెరుకుమల్లి నరసింహారావు, మన్నం వెంకటేశ్వరరావు, గొంది సైదులు, చిమట నారాయణ, ఎస్.సాంబశివరావు, వడ్డేంపూడి శ్రీనివాసరావు, ఉన్నం శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

వాసవీ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ లావు

పిడుగురాళ్ల : పట్టణంలోని జానపాడు రోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో ఆధునీకీకరించిన కల్యాణ మండపాన్ని నర్సరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు గురువారం సందర్శించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రాలతో ఆశీర్వచనాలు పలికారు. ఎంపీ శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకుని, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఎంపీని శాలువాలతో సత్కరించింది. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు కొత్త రఘురామయ్య, ఆర్యవైశ్య నాయకుడు మాజీ సర్పంచ్ భవనాసి ఎల్లారావు, విద్యాశాఖ రాష్ట్ర డైరెక్టర్ చింతా రామారావు, ఆర్యవైశ్య నాయకులు జూలకంటి శ్రీనివాసరావు, కట్టమూరి శంకరరావు, మద్దాలి సుబ్బయ్య, యక్కల సైదారావు, గుండా రామారావు, సాంబశివరావు, శివకృష్ణారావు పాల్గొన్నారు.



మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు రాయితీ

దాచేపల్లి : మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి రాయితీ ఇస్తున్నట్టు నగర పంచాయతీ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధీకరణ పథకంపై ఉద్యానవనశాఖ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ, ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ గురించి ఉద్యానవనశాఖ అధికారి వై.మోహన్ వివరించారు. చిల్లీ ప్రాసెసింగ్ యూనిట్లు, తడిపిండి, పొడిపిండి, అప్పడాలు, ఒడియాలు, పచ్చళ్లు, నూనెగానుగలు, బేకరీ, పండ్ల రసాల యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చునని, డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ శ్రీవిద్య చెప్పారు. పూర్తి వివరాలకు రైతుభరోసా కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏఓ డి.పాపకుమారి, డీఆర్పీ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

35శాతం సబ్సిడీ

కారెంపూడి: మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ అందిస్తోందని ఎంపీడీఓ జి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) ద్వారా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహించేందుకు గ్రామ ఉద్యాన సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, సీసీలు, డ్వాక్రా మహిళలతో కూడిన ప్రత్యేక సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. గురజాల ఉద్యానవన శాఖాధికారి వై.మోహన్ మాట్లాడుతూ యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వారికి 35 శాతం క్రెడిట్ లింక్ బ్యాంక్ ఎండెడ్ సబ్సిడీ అందించనున్నట్టు వివరించారు. అర్హులైన వారు ఆధార్‌కార్డు, పాన్ కార్డుతో పాటు బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలతో ఆర్‌బీకే సిబ్బందిని కలసి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీఓ వివరించారు. సమావేశంలో డీఆర్‌పీ శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య

గంగలకుంట ఇన్‌చార్జి సర్పంచ్‌గా శివయ్య బాధ్యతల స్వీకారం

వెల్దుర్తి: మండలంలోని గంగలకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కంపసాటి శివయ్య గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా కుదిరిన పెద్ద మనుషుల ఒప్పందం మేరకు ఇప్పటి వరకు సర్పంచ్‌గా పనిచేసిన దాసరి వెంకట్రామయ్య దీర్ఘకాలిక సెలవు పెట్టడంతో కంపసాటి శివయ్య పదవీ బాధ్యతలను చేపట్టారు. వీరిని ప్రభుత్వ విప్ పీఆర్కే శాలువాలు కప్పి అభినందించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, సమయం వచ్చినప్పుడు వారికి తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన శివయ్యకు ఎంపీడీఓ డి.ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు డిక్లరేషన్ అందించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన శివయ్యను పలువురు అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

ఘనంగా జాలాది హరిహరక్షేత్రం వార్షికోత్సవం

యడ్లపాడు: మండలంలోని జాలాది హరిహర దత్తక్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది. క్షేత్రం 22వ వార్షిక వేడుకలు గురువారంతో ముగిశాయి,. శైవ, వైష్ణవ ఆలయాలు ఒకే ప్రాంగణంలో ఉన్న ఈ దత్తక్షేత్రంలో మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండు ఆలయాల ప్రధాన అర్చకులు శివలింగ ప్రఫుల్లాచంద్ర, పెద్ద అప్పాలాచార్యులు, చిన్న అప్పాలాచార్యులు అభిషేకాలు, విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతం, రుక్మిణీ సత్యభామ, వేణుగోపాలస్వామి, గంగాపార్వతి, చెన్నమల్లేశ్వరస్వామి శాంతి కల్యాణ వేడుకలు కన్నుల పండువలా జరిపారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చివరి రోజున ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



నూతన వధూవరులుగా అలంకారకృతులైన చెన్నమల్లేశ్వరస్వామి, గంగాదేవి, పార్వతి